## వివాహిత ఆత్మహత్య

- కానిస్టేబుల్‌పై భర్త, అల్లుడిపై అత్తమామలు ఫిర్యాదులు

**ప్రజాశక్తి- నరసరావుపేట (గుంటూరు జిల్లా)**

వివాహిత మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని సత్తనపల్లి రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద బరంపేటలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట పట్టణంలోని బరంపేటకు చెందిన జానీ బేగంకు(28) షేక్ ఖాజావలితో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. ఖాజావలి రైస్‌మిల్ మెకానిక్, ఇసుక వ్యాపారం చేస్తుంటాడు. ఎనిమిది నెలల నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కూరపాడు సైదా పరిచయంతో వారి కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో జానీ బేగం బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మతురాలి తల్లిదండ్రులు అల్లుడు ఖాజావలి పై ఫిర్యాదు చేశారు. కాగా మతురాలి భర్త ఖాజావలి తన భార్య చావుకు టూటౌన్ కానిస్టేబుల్ సైదా కారణం అని స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## యువకుడు ఆత్మహత్య

**ప్రజాశక్తి - కమలాపురం టౌన్**

కరోనా వైరస్‌తో మృతి చెందుతానేమోనని భయపడిన ఓ యువకుడు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కడప జిల్లా కమలాపురం మండల పరిధిలోని రాజుపాళెంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన యల్లంపల్లె మంజునాథ్ (18) నాలుగు రోజుల క్రితం జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు ఉండడంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో కరోనా పరీక్షలు చేయించుకున్నారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో ఆ యువకుడికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వైద్యులు తెలిపారు. ఆ యువకుడిని హోమ్ ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. గ్రామానికి సంజీవని బస్సు రాగా కరోనా పరీక్షలు చేయించుకునేందుకు యువకుడి తల్లిదండ్రులు బస్సు వద్దకు వెళ్లారు. కరోనా వైరస్‌తో మరణిస్తానేమోనని భయపడిన యువకుడు ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కొనసాగుతున్న కరోనా ఉధృతి

**రెండోరోజూ 10,167 మందికి నిర్ధారణ • 67 మంది మృతి • 0.98 శాతానికి తగ్గిన మరణాల రేటు**



**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో కరోనా ఉధృతి కొనసాగుతోంది. గురువారం 70,068 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా... 10,167 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో పదివేలకు మించిన కేసులు నమోదవడం వరుసగా ఇది రెండోరోజు. దీంతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1,30,557కు చేరింది. వీరిలో 69,252 మంది చికిత్స పొందుతుండగా... 60,024 మంది డిశ్చార్జి అయ్యారు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 18,90,077 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గురువారం ఒక్కరోజే 67 మంది మృతిచెందారు. తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల్లో తొమ్మిది మంది చొప్పున మృతిచెందగా, అనంతపురం, కర్నూలు, విశాఖలో ఎనిమిది మంది చొప్పున మృతిచెందారు. చిత్తూరు, కడపలో ఆరుగురు చొప్పున, ప్రకాశం, విజయనగరంలో నలుగురు చొప్పున మృతి చెందారు. కృష్ణాలో ముగ్గురు, నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరిలో ఒక్కొక్కరు మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 1,281కి చేరింది. పాజిటివిటీ రేటు 6.91 శాతానికి పెరిగింది. అదే సమయంలో మరణాల రేటు 0.98 శాతానికి తగ్గింది.

రివకరీ రేటు కూడా 45.98 శాతానికి చేరుకుంది. గురువారం అత్యధికంగా తూర్పుగోదావరిలో 1,441, కర్నూలులో 1,252, విశాఖపట్నంలో 1,223 మందికి కరోనా వ్యాప్తి చెందింది.

**జిల్లాల వారీగా ఒక్కరోజులో నమోదైన కేసుల వివరాలు**

| | | | |
|---|---|---|---|
| అనంతపురం | 954 | కర్నూలు | 1252 |
| చిత్తూరు | 509 | నెల్లూరు | 702 |
| తూర్పు గోదావరి | 1441 | ప్రకాశం | 318 |
| | | శ్రీకాకుళం | 586 |
| గుంటూరు | 946 | విశాఖపట్నం | 1223 |
| కడప | 753 | విజయనగరం | 214 |
| కృష్ణ | 271 | పశ్చిమగోదావరి | 998 |
| | | మొత్తం | 10,167 |

## ప్రధానోపాధ్యాయుడు మృతి

**ప్రజాశక్తి-కుందుర్పి (అనంతపురం)**



జ్యోతిప్రకాష్(ఫైల్)

అనంతపురం జిల్లా కుందుర్పి మండలం బెస్తరపల్లి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కరోనాతో గురువారం మృతి చెందాడు. బెస్తరపల్లి పాఠశాలలో పని చేస్తున్న జ్యోతిప్రకాష్(52) మూడు రోజుల క్రితం కరోనా బారిన పడ్డాడు. చికిత్స నిమిత్తం అనంతపురం కోవిడ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబానికి ఎంఇఒ చంద్రాయుడు సానుభూతి తెలిపారు.

## నిబంధనల మేర సెలవుల కోసం వైద్యుల ధర్నా

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

ఒక వారం విధులు నిర్వర్తిస్తే, మరొక వారం సెలవు ఇచ్చేలా ఐసిఎంఆర్ మార్గదర్శకాలు విడుదల చేసిందని, ఆ మార్గదర్శకాల ప్రకారం తమకు సెలవులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి వద్ద వైద్యులు, నర్సింగ్ సిబ్బంది గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు చంద్రశేఖర్, సునీల్ రాజ్, రామాంజనేయులు మాట్లాడారు. తాము ప్రమాదకరమైన పరిస్థితుల్లో కరోనా రోగులకు సేవలందిస్తున్నామని తెలిపారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విరామం లేకుండా పనిచేస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి తమకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కరోనా సహాయ కేంద్రాలకు ఫంక్షన్ హాళ్లు

### సిఎం జగన్‌కు మాజీ ఎంపీ ఉండవల్లి లేఖ

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

కరోనా బాధితులకు తాత్కాలిక సహాయ కేంద్రాలను నడిపేందుకు అన్ని ఫంక్షన్ హాళ్లనూ స్వాధీనం చేసుకుని, ఎన్‌జిఒలు, ట్రస్టులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థలకు అప్పగించాలని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి గురువారం లేఖ రాశారు. రాజమహేంద్రవరం జైన్ సంఘం ఇప్పటికే అద్దెకు ఒక కల్యాణమండపాన్ని తీసుకొని జైనుల కోసం ప్రత్యేకంగా 60 పడకలతో కరోనా సెంటర్‌ను నడుపుతోందన్నారు. నిర్వహణ కోసం అయ్యే ఖర్చులను ఆ సంస్థలు భరిస్తాయన్నారు. ప్రభుత్వం డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందిని అందించాలని, పరీక్షల నిర్వహణకు ప్రయివేటు ఆసుపత్రులను కూడా అనుమతించాలని కోరారు.

## మరోమారు సునీతను విచారించిన సిబిఐ

**ప్రజాశక్తి - కడప టౌన్**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ కొనసాగుతోంది. గురువారం వివేకా కుమార్తె సునీతను సిబిఐ అధికారులు రెండోసారి విచారించారు. కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో మంగళవారం సుమారు ఏడు గంటలపాటు సిబిఐ అధికారులు సునీతను విచారించిన విషయం విదితమే. నల్లటి బ్యాగుతో విచారణకు హాజరైన సునీత..తన తండ్రి హత్యకు సంబంధించి పలు వివరాలను సిబిఐకి తెలిజేసినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే 15 మంది అనుమానితుల జాబితను హైకోర్టుకు ఇచ్చిన సునీత..వారి వివరాలను సిబిఐ అధికారుల ముందు ఉంచినట్లు తెలిసింది. సిఐ శంకరయ్య, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన దేవిరెడ్డి శంకర్‌రెడ్డిని విచారించిన మరుసటి రోజే సునీతను విచారణకు పిలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరి కొందరు కీలక వ్యక్తులు, అనుమానితులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## శ్రీవారిని దర్శించుకున్న రష్యన్ మహిళ

**ప్రజాశక్తి-తిరుమల**

ఆధ్యాత్మిక పర్యటనకు వచ్చి, లాక్‌డౌన్ కారణంగా తిరుపతిలో చిక్కుకుపోయిన రష్యా యువతి ఎస్తర్ గురువారం శ్రీవారిని దర్శించుకున్నారు. గత కొన్ని నెలల క్రితం రష్యాకు చెందిన తల్లీ కూతుళ్లు ఒలివియా(55), ఆమె కూతురు ఎస్తర్(32) భారతదేశానికి వచ్చారు. తల్లి ఉత్తరప్రదేశ్‌లోని బందావనంలో ఉండిపోగా, కూతురు తిరుపతిలో చిక్కుకుపోయింది. ఓ న్యాయవాది కుటుంబం ఆమెను ఆదరించి భోజన, వసతిని కల్పించింది. లాక్‌డౌన్ కారణంగా ఇక్కడ ఆమె పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తన ప్రతినిధిని ఆమె వద్దకు పంపి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తల్లిని కూడా తిరుపతికి రప్పిస్తామని ధైర్యం చెప్పారు. రష్యన్ ఎంబసీతో సంప్రదించి ఇద్దరినీ వారి దేశానికి పంపేందుకు సహాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా ఎస్తర్ అభ్యర్థన మేరకు గురువారం టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం కల్పించారు.

## శిరోముండనం కేసులో వైసిపి నాయకుడిని అరెస్టు చేయాలని ధర్నా

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

దళిత యువకుడు వరప్రసాద్ శిరోముండనం కేసులో వైసిపి నాయకుడు కవల కష్ణమూర్తిని అరెస్టు చేయాలని కోరుతూ రాజమహేంద్రవరంలోని గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, గిరిజన ఐక్యవేదిక నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు తుమ్మల తాతారావు, కొల్లం రత్నం, అజ్జరపు వాసు, వైరాల అప్పారావు, ముమ్మిడివరపు చిన సుబ్బారావు, కాశి నవీన్‌కుమార్, పట్నాల విజయ్ కుమార్ మాట్లాడారు. శిరోముండనం ఘటనకు ప్రధాన కారకుడైన కష్ణమూర్తిని అరెస్టు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని విమర్శించారు. 48 గంటల్లోగా అరెస్టు చేస్తామని అర్బన్ జిల్లా పోలీసులు హామీ ఇచ్చినా నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. శిరోముండనం ఘటనకు సంబంధించి పోలీసుల కాల్ డేటాను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అర్బన్ జిల్లా ఎస్‌పి కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## భూమిని బట్టే రుణాలు : కౌలు రైతుల సంఘం

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో కౌలుదారులకు వారు సాగు చేసుకుంటున్న భూమిని బట్టే రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం కోరింది. ఈ మేరకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య గురువారం ప్రకటన విడుదల చేశారు. సాగు రుణాలు అందకపోవడంతో రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. భూములున్న రైతులు బ్యాంకుల నుంచి సున్నా వడ్డీకి అప్పు తెచ్చుకుని, ఎక్కువ వడ్డీకి కౌలుదారులకు ఇస్తున్నారని పేర్కొన్నారు. గుర్తింపు కార్డులు తీసుకుని బ్యాంకులకు వెళ్తే రుణాలు ఇవ్వడం లేదన్నారు. సాగుభూమి దామాషా ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. బ్యాంకర్ల కమిటీలో రూ.6,500 కోట్లు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించం దారుణమని, పంట రుణాలకు కేటాయించిన రూ.94,629 కోట్లలో 80 శాతం రూ.85 వేల కోట్లు కౌలు రైతులకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం మాత్రం ఏడు శాతమే కేటాయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది రూ.8,500 కోట్లు రుణం ఇస్తామని మంత్రి కన్నబాబు తెలిపారని, ఈ రెండు ప్రకటనల్లో ఏది నిజమో ప్రభుత్వమే స్పష్టం చేయాలని కోరారు.

## చిన్నారికి ఊపిరి ఆడట్లేదు

- వైద్యం చేయమని ప్రాధేయపడినా కనికరించని డాక్టర్లు
- జిజిహెచ్ వైద్యుల నిర్లక్ష్యంపై తల్లి సెల్ఫీ వీడియో

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

బాలింతకు, తన రెండు నెలల చిన్నారికి కరోనా సోకడంతో గుంటూరు జిజిహెచ్‌లో చేరారు. తనను, బిడ్డను వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని గురువారం ఆ తల్లి సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సోకడంతో ఈ నెల 24న జిజిహెచ్‌లో చేరామని, అప్పటి నుంచి వైద్యులు తమను పట్టించుకోవడం లేదన్నారు. తన కుమారుడికి ఊపిరి ఆడటం లేదని, వైద్యం చేయాలని డాక్టర్లను వేడుకున్నా పట్టించుకోలేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఇంజక్షన్స్ లోడ్ చేసి ఇవ్వకుండా సిబ్బంది వెళ్లిపోయారని, ఎన్నిసార్లు ప్రాధేయపడినా బాబుకు ఇంజక్షన్ చేయలేదని వాపోయారు. మధ్యాహ్నం వచ్చిన డాక్టర్లను అడిగితే ఉదయం ఎందుకు చెప్పలేదు. సాయంత్రం చేయించుకోండి అని, సాయంత్రం వచ్చిన వారిని అడిగితే మధ్యాహ్నం వచ్చినవారిని ఎందుకు అడగలేదు. రేపు ఉదయం చేయించుకోండి అని చెప్పి వెళ్లిపోయారని చెప్పారు. ఉదయం నుంచి బాబు ఏడుస్తున్నా ఒక్కరూ పట్టించుకోవడం లేదు. వైద్యం చేయమని అడుగుతుంటే ఇక్కడి వైద్యులు మాకు సంబంధం లేదంటూ వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనను, బిడ్డను కాపాడాలంటూ తల్లి వేడుకుంటుంది.



## కళ్లెదుటే కొట్టుకుపోయిన కారు

**ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం)**

అనంతపురం జిల్లా గుత్తి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొజ్జెపల్లి గ్రామ సమీపంలో ఉన్న మరువ వంక ఉధృతంగా ప్రవహిస్తోంది. గురువారం కడపకు చెందిన యూసఫ్, రాకేష్‌లు బళ్లారికి కారులో బయలుదేరారు. 67వ జాతీయ రహదారిపై మరువ వంక ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికీ అవతలి వైపుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కర్నాటకకు చెందిన బస్సు వెనకాలే కారు దాటించేందుకు ప్రయత్నించారు. బస్సు అవతలి ఒడ్డుకు చేరుకోగా కారు మధ్యలోనే ఆగిపోయింది.వరద ఉధృతికి కారు కొట్టుకుపోయింది. స్థానికులు కారులో ఉన్నవారిని రక్షించారు. కారు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఇదే రహదారిపై కెఎస్‌ఆర్‌టిసికి చెందిన బస్సు కూడా నీటి ప్రవాహంలో మధ్యలో నిలిచిపోయింది. అక్కడే ఉన్న స్థానికులు, పోలీసులు బస్సుకు తాడు కట్టి అవతలి ఒడ్డుకు చేర్చారు. ఓ మత్స్యకారుడిని కూడా రక్షించారు.

## స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్ నిరసన

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తమకు ఇస్తున్న ఇన్సెంటివ్‌ను తగ్గించారని స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్ తిరుపతిలో నిరసన వ్యక్తం చేశారు.కమీషన్ తగ్గించడమే గాకుండా, షిఫ్ట్ టైమింగ్ పెంచడం వంటి చర్యలను యాజమాన్యం తీసుకోవడం దారుణమన్నారు. ఐదారు నెలలుగా లాక్‌డౌన్‌లో అనేక ఇబ్బందులు పడుతూనే సకాలంలో ఫుడ్‌ను సరఫరా చేస్తున్నామన్నారు.

తమ కష్టాన్ని గుర్తించి ఇన్సెంటివ్ పెంచాల్సింది పోయి తగ్గించడం ఏంటని ప్రశ్నించారు. ఆందోళనకు సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. న్యాయమైన కోర్కెలను పరిష్కరించేంత వరకూ వారికి అండగా ఉంటామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



తిరుపతిలో నిరసన వ్యక్తం చేస్తున్న స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్

## అనిల్ అంబానీ ఆఫీసు జప్తు..!

- రిలయన్స్ ఇన్‌ఫ్రాకు యస్ బ్యాంక్ నోటీసులు
- రూ.2,892 కోట్ల రుణాల రికవరీకి చర్యలు

**ముంబయి :** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తీసుకున్న అప్పులు చెల్లించడంలో విఫలం కావడంతో ఆయన ప్రధాన కార్యాలయాన్ని జప్తు చేసుకోవాలని యస్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. రుణాల రికవరీలో భాగంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రధాన కార్యాలయం శాంతక్రూజ్ సహా దక్షిణ ముంబయిలోని మరో రెండు కార్యాలయాలను స్వాధీన పరచుకునేందుకు వీలుగా యస్ బ్యాంక్ నోటీసులు ఇచ్చిందని టైమ్స్ ఓ కథనంలో తెలిపింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఇచ్చిన రూ.2,892 కోట్ల రుణాల రికవరీ కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు యస్ బ్యాంక్ నోటీసులో పేర్కొంది. ఇందులో భాగంగానే నాగిన్ మహల్‌లోని రెండు ఫ్లోర్లను స్వాధీనం చేసుకుని వేలం వేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. యస్ బ్యాంక్ దాదాపుగా అనీల్ అంబానీ కంపెనీలకు రూ.12,000 కోట్ల మేర రుణాలు జారీ చేసింది. గత రెండు దశాబ్దాల నుంచి అంబానీ గ్రూపు పెద్ద మొత్తంలో వ్యాపారాల విస్తరణ చేపట్టడానికి చేసిన ప్రయత్నాల్లో భారీగా అప్పులు చేసింది. కాగా ఆయా వ్యాపారాలు నగదు ప్రవాహాన్ని పెంచడంలో విఫలం కావడంతో రుణాలు తిరిగి చెల్లించలేకపోయింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్చన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లో భాగంగా రిలయన్స్‌కు యస్ బ్యాంక్ నోటీలసులు జారీ చేసింది. 60 రోజుల గడువుతో మే 5లోగా రుణాలు చెల్లించాలని ఆదేశించింది. లేనిచో ఆస్తులను జప్తు చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

## రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు రూ.13,233 కోట్ల లాభాలు

**న్యూఢిల్లీ :** కరోనా కాలంలోనూ కుబేరుడు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు లాభాల పంట పండింది. 2020 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 30.97 శాతం వృద్ధితో రూ.13,233 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,104 కోట్ల లాభాలు ఆర్జించింది.

క్రితం క్యూ1లో కంపెనీ నిర్వహణ ఆదాయం 43.8 శాతం తగ్గి రూ.91,238 కోట్లుగా నమోదయ్యింది. కంపెనీ వ్యయాన్ని 42 శాతం తగ్గించుకుని రూ.87,406 కోట్లకు కుదించుకున్నట్లు వెల్లడించింది. జియో లాభాలు ఏడాదికేడాదితో పోల్చితే జూన్ త్రైమాసికంలో 182.82 శాతం ఎగిసి రూ.2,520 కోట్లకు చేరాయి. ఈ సంస్థ రెవెన్యూ 33.70 శాతం పెరిగి రూ.16,557 కోట్లుగా చోటు చేసుకుంది.

## థామ్సన్ నుంచి పాత్ సీరిస్ టీవిలు

**హైదరాబాద్ :** యూరోపియన్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ థామ్సన్ కొత్తగా పాత్ సీరిస్‌లో టివిలను ఆవిష్కరించినట్లు తెలిపింది. 32 నుంచి 43 అంగుళాల వరకు కలిగిన వీటి ధరల శ్రేణిని రూ.10,999 నుంచి 99,999గా నిర్ణయించినట్లు ఆ కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇవి మేక్ ఇన్ ఇండియా సర్టిఫైడ్ ఆండ్రాయిడ్ టీవిలని.. వర్క్ ఫ్రమ్ హోమ్ అవసరాలను తీర్చేలా పాత్ సీరిస్‌ను రూపకల్పన చేసినట్లు పేర్కొంది. రాబోయే ఐదేళ్లలో ఆండ్రాయిడ్ టివి తయారీని గరిష్టం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ఈ టీవిల ఆవిష్కరణతో 2021-22 ముగింపు నాటికి 7 శాతం మార్కెట్ వాటాను అంచనా వేస్తున్నట్లు తెలిపింది.

## వెస్పాలో కొత్త మోడళ్లు

### పియాజియో ఆవిష్కరణ

**ముంబయి :** ప్రీమియం స్కూటర్ల తయారీదారు పియాజియో వెస్పా విఎక్స్‌ఎల్, ఎస్‌ఎక్స్‌ఎల్ ఫేస్‌లిఫ్ట్ 2020 శ్రేణి, డిస్క్ బ్రేక్, డిజిటల్ క్లస్టర్‌తో నూతన ఏప్రిలియా స్టామ్ మోడల్‌ను ఆవిష్కరించింది. వినియోగదారులకు ప్రీమియం ఫీచర్ల ద్వారా మెరుగైన సవారీ అనుభవాలను అందించడమే లక్ష్యంగా వీటిని తీసుకొచ్చినట్లు ఆ కంపెనీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. వీటిని తమ ఆన్‌లైన్ పోర్టల్ బుక్ చేసుకోవచ్చని లేదా డీలర్‌షిప్‌ల వద్ద పొందవచ్చని తెలిపింది. నూతన ఏప్రిలియా స్టామ్ 125సిసి డిస్క్ బ్రేక్, డిజిటల్ క్లస్టర్‌తో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. సాంకేతికాధారిత ఫీచర్లను బ్రాండ్ వెస్పా జోడించడంతో పాటుగా ప్రీమియం అనుభవాలను సష్టిస్తుందని పియాజియో ఛైర్మన్, ఎండి డియోగో పేర్కొన్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

**LAURUS LABS LIMITED**

(CIN: L24239AP2005PLC047518)

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam 531 021, Andhra Pradesh, India.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax : +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter ended June 30, 2020 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Year ended |
|---|---|---|---|---|---|
| | | 30-Jun-20 (Unaudited) | 31-Mar-20 (Unaudited) | 30-Jun-19 (Unaudited) | 31-Mar-20 (Audited) |
| 1 | Total revenue from operations | 974.32 | 839.14 | 550.57 | 2,831.72 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 221.47 | 126.74 | 19.39 | 293.61 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 221.47 | 126.74 | 19.39 | 293.61 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 171.78 | 110.15 | 15.10 | 255.27 |
| 5 | Total Comprehensive Income for the period | 172.51 | 98.15 | 15.73 | 243.90 |
| 6 | Equity Share Capital | 106.91 | 106.91 | 106.44 | 106.91 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet | | | | 1,662.86 |
| 8 | Earnings Per Share (of ₹ 10/- each) 1. Basic : ₹ * 2. Diluted : ₹ * | 16.07<br>16.07 | 10.32<br>10.32 | 1.42<br>1.41 | 23.93<br>23.93 |

* Not annualised for quarter ended

**Notes :**

1. Additional information on Unaudited standalone financial results for the quarter ended June 30, 2020

(₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Year ended |
|---|---|---|---|---|---|
| | | 30-Jun-20 (Unaudited) | 31-Mar-20 (Unaudited) | 30-Jun-19 (Unaudited) | 31-Mar-20 (Audited) |
| 1 | Total revenue from operations | 970.41 | 829.23 | 541.26 | 2,797.34 |
| 2 | Profit before tax | 208.84 | 128.95 | 21.26 | 304.48 |
| 3 | Profit after tax | 158.78 | 112.53 | 17.03 | 267.05 |
| 4 | Total Comprehensive Income for the period | 160.39 | 101.94 | 17.74 | 257.43 |

2. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com.

3. The above financial results of the Company as reviewed by the Audit Committee have been approved by the Board of Directors at its meeting held on July 30, 2020.

By order of the Board
For Laurus Labs Limited

Place: Hyderabad
Date : July 30, 2020

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer